## పదవతరగతి తెలుగు సంగ్రహణాత్మక మూల్యాంకనం-1 పరీక్ష మార్కులు 100

( మాదిరి ప్రశ్నాపత్రం)

ఇ.హరినాథ్ గౌడు పాఠశాల సహాయకులు తెలుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల టంగుటూరు బనగానపల్లె (మం) నంద్యాల (జిల్లా)9573222260

### విభాగము -1

**I అవగాహన - ప్రతిస్పందన. 32 మార్కులు**

**1)** కింది పరిచిత పద్యం చదవండి. ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**4×2=8**

భూమిలోనబుట్టు భూసారమెల్లను
తనువులోన బుట్టు తత్త్వమెల్ల
శ్రమములోన బుట్టు సర్వంబు తానౌను
విశ్వదాభిరామ ! వినురవేమ !

ప్రశ్నలు :

అ) సర్వం ఎక్కడ పుడుతుంది ?
ఆ) భూసారానికి భూమి ఏమవుతుంది ?
ఇ) తనువులో ఏమి పుడుతుంది ?
ఈ) పై పద్యం ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి

(లేదా)

జనని జనకుఁడు సద్గురుఁడ నలుఁ డాత్మఁ
డనఁగ నియ్యేవురును నే గృహస్థుచేత
సుగతివాంఛఁ బ్రసాదితు లగుదు రట్టి
వాఁడ సూవె ధర్మాత్ముండు వసుధమీఁద..

అ) గృహస్థు ఎంతమందిని పూజించాలి ?
ఆ) గృహస్థు పూజించేవారిలో కంటికి కనబడనిదెవరు?
ఇ) పూజించిన గృహస్థుని ఏమంటారు ?
ఈ) పై పద్యం ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

**2.) కింది పరిచిత గద్యాన్ని చదివి జవాబులు రాయండి. 8 మార్కులు**

మా నాన్నని తలుచుకోగానే నా కళ్ళ ముందుకు వచ్చే దృశ్యం కలం, కాగితాలు పట్టుకొని ఆయన ఎప్పుడూ రాసుకుంటూ ఉండడం. మేము కొంచెం పెద్దయ్యాక ఆయన మాకు రాత్రిళ్ళు ఆకాశంలో నక్షత్రాలని, గ్రహాలను చూపించి వాటి పేర్లు చెప్పేవాళ్ళు, ఒక చిన్న సైజు టెలిస్కోపును కూడా ఆయన ఇంట్లోనే తయారు చేశారు. సూర్యగ్రహణాలు, చంద్రగ్రహణాలు ఎలా ఏర్పడతాయో నా చిన్నతనంలోనే వివరించారు. మా ఇంట్లో ఇంగ్లీషు అమెరికన్ రష్యన్ రచయితల ప్రసిద్ధ గ్రంథాలు ఉండేవి. ఖగోళశాస్త్రానికి సంబంధించిన పుస్తకాలు, మానవ పరిణామం గురించిన పుస్తకాలు, ఈజిప్ట్ మాయా నాగరికత గురించిన పుస్తకాలు అన్ని మాకు అందుబాటులో ఉండేవి. వాటిని చదివే వాళ్ళం. చీమల గురించి, లిపి పుట్టుపూర్వోత్తరాల గురించి ఎన్ని వందలసార్లు చదివామో లెక్కేలేదు. ఎప్పుడైనా ఫలానా పుస్తకం చదివావా? అని అడిగేవారు. నాకు ఇప్పటికీ ఆశ్చర్యం చేసే విషయం ఏమిటంటే 'నాన్న' ఈ పని చెయ్యి ఇది చదువు అని ఎన్నడూ మాతో అనలేదు. ముఖ్యంగా పదహారేళ్లు వచ్చాక ఏదైనా చెప్పాలంటే సూచించేవారు తప్ప ఎప్పుడూ ఏదీ బలవంతానా మాచేత చేయించలేదు. ఆయన నుంచి నేను నేర్చుకున్న ముఖ్యమైన విషయాలలో ఇది కూడా ఒకటి. ఎప్పుడూ ఎవరిమీదా మన అభిప్రాయాన్ని రుద్దకూడదు.

బలవంతంగా రుద్దడం వల్ల తాత్కాలిక ఫలితాలు ఉంటాయేమో కానీ పిల్లల వ్యక్తిత్వాలు సమగ్రతను సాధించలేవని. తండ్రి కొడవటిగంటి కుటుంబరావు గురించి శాంతా సుందరి చెప్పారు.

అ)తండ్రిని తలుచుకోగానే శాంతా సుందరికి కనిపించే దృశ్యం ఏమిటి?
ఆ)శాంతా సుందరికి చిన్నప్పుడు తండ్రి ఏమి వివరించేవాడు?
ఇ) తండ్రి నుండి శాంతా సుందరి ఏం నేర్చుకుంది?
ఈ)పై గద్యం ఆధారంగా ఒక ప్రశ్న తయారు చేయండి?

**3.రామాయణం నుండి ఇచ్చిన కింది వాక్యాలు ఏ యే కాండలకు చెందినవో వాక్య రూపంలో రాయండి. 8 మార్కులు**

అ)దివ్య పాయసాన్ని తన భార్యలైన కౌసల్య సుమిత్ర కైకేయులకు పంచాడు.
ఆ) మారీచుడు బంగారు లేడుగా మారి శ్రీరాముని ఆశ్రమ ప్రాంతంలో తిరుగుతున్నాడు.
ఇ). రామలక్ష్మణ స్నేహితుడై విశ్వామిత్రుడు సిద్ధాశ్రమం చేరుకున్నాడు.
ఈ) సీతారామ లక్ష్మణులు సుతీక్షణ మహర్షి ఆశ్రమం చేరుకున్నారు.

**4. కింది లేఖను చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.**

బనగానపల్లె,
**20-11-2024.**

గౌరవనీయ రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖమంత్రి, అమరావతి గారికి నమస్కారములు. అయ్యా ! భారతీయ సంస్కృతి స్త్రీలకు ఉన్నత స్థానాన్ని ఇచ్చింది. "ఎక్కడ స్త్రీలు పూజింపబడతారో అక్కడ సిరిసంపదలు పెంపొందుతాయి" అని పెద్దలమాట. నేటి సమాజంలో స్త్రీలు బీవక్షకు, దాడులకు గుతతున్నారు. నిర్భయ, దిశ లాంటి ఎన్ని చట్టాలున్నా ఉన్మాదుల ఆగడాలు మాత్రం ఆగడం లేదు. మీరు మంత్రిగా స్త్రీల సంక్షేమం కోసం ఎంతో శ్రమిస్తున్నారు. స్త్రీలపై జరుగుతున్న దాడులను అరికట్టడానికి చట్టాలను, కఠినంగా అమలుపరిచేలా చూడవలసినదిగా అభ్యర్థిస్తున్నాము.

అభివందనములతో,
అభ్యుదయ మహిళామండలి,
. నంద్యాల జిల్లా

అ. ఈ లేఖను ఎక్కడి నుండి రాశారు ?
ఆ. స్త్రీల రక్షణకు ఉద్దేశించబడిన చట్టాలేవి ?
ఇ. ఈ లేఖ ఎవరిని సంబోధిస్తూ రాశారు ?
ఈ. ఈ లేఖ ఆధారంగా ఒక ప్రశ్నను తయారుచేయండి.?

. **విభాగం–II**

**II.వ్యక్తీకరణ - సృజనాత్మకత. (36 మార్కులు)**

**కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో సమాదానాలు రాయండి. 3×4=12**

**5.** ప్రకృతి సందేశం కవి పరిచయం రాయండి?
**6.** కథానిక ప్రక్రియను రాయండి?
**7.** విశ్వామిత్రుడు పాత్ర స్వభావాన్ని రాయండి?

**కింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానం రాయండి. 3×8=24**

**8.** ప్రత్యక్ష దైవాలు పాఠం ఆధారంగా ధర్మవ్యాధుని వ్యక్తిత్వాన్ని విశ్లేషించండి.?
( లేదా)
ప్రకృతి సందేశం పాఠ్యభాగ సారాంశాన్ని వ్రాయండి.?
**9.** రామాయణ ప్రాశస్త్యాన్ని గురించి రాయండి?

(,లేదా)
సీతాపహరణం గురించి రాయండి?
.10ఎల్లమ్మ రచయిత్రుల మధ్య చర్చను సంభాషణ రూపంలో రాయండి?
(లేదా)
మీకు నచ్చిన స్వాతంత్ర్య సమరయోధుడిని ప్రశంసిస్తూ అభినందన పత్రం రాయండి?
.

విభాగం–III

III భాషాంశాలు (పదజాలం- భాషాంశాలు).
మార్కులు 32మార్కులు
కింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి.9×2=18
11. లక్షభక్షములు భక్షించే లక్ష్మయ్యకు ఒక భక్ష్యము లక్ష్యమా
(పై వాక్యంలోని అలంకారాన్ని గుర్తించి రాయండి)
12. పలుచని నీచ మానవుడు పాటి దలంపకనిష్టురోక్తులం
(గురులఘువులు గుర్తించి గణవిభజన చేసి, పద్యం పేరు రాయండి.)
13. అ) భాస్వంతుడు తూర్పున ఉదయిస్తాడు
(గీత గీసిన పదానికి అర్థం రాయండి)
ఆ) వర్షాలు పడక కాటకం వచ్చును
గీత గీసిన పదానికి సరియైన అర్థాన్ని గుర్తించండి?
1. కాటిక 2. వర్షం 3. కరువు 4. రక్తం
14. అ) నల్లని పయోధరం చూసి రైతులు సంతోషించారు.
(గీత గీసిన పదానికి పర్యాయ పదాలు రాయండి.)
ఆ) భక్తులు హరిని పూజించెదరు
(గీత గీసిన పదానికి సరియైన పర్యాయ పదాలు గుర్తించండి.)
1. ఆనందం, సంతోషం 2. విష్ణువు, సింహం3. భక్తి భక్తి 4. విరులు ,కుసుమాలు
15. విద్యార్థుల ఆశ్చర్యానికి గురయ్యారు
(గీత గీసిన పదానికి సరియైన వికృతి పదం రాయండి.)
ఆ) రాముడి హృదయం స్వచ్ఛమైనది
(గీత గీసిన పదానికి వికృతి పదం గుర్తించండి)
1. వృధా 2.హృద3.ఎద4ఉదయం
16. అ) చెట్టు ఫలం అద్భుతంగా ఉంటుంది
(గీత గీసిన పదానికి నానార్థాలు రాయండి.)
ఆ ) అడవిలో నెమ్మి చాలా అందంగా ఉంటుంది
(గీత గీసిన పదానికి సరైన నానార్థాలు గుర్తించండి.)
1. ఎరుపు ,బంగారం2. నెమ్మది నెమలి 3. భూమి,ఖరీదు4. ఖగము, పులుగు
17. అ)పికము గానము అద్భుతంగా ఉండును
(గీత గీసిన పదానికి వ్యుత్పత్త్యర్థం రాయండి.)
ఆ) గురువు విద్యాబుద్ధులు నేర్పిస్తాడు
(గీత గీసిన పదానికి సరైన వ్యుత్పత్త్యర్థాన్ని గుర్తించండి.)
18. బాగా చదవకపోతే విజయం చేజారి పోవును.
(వాక్యంలోని జాతీయాన్ని గుర్తించి విడిగా రాయండి.)
19. వెన్ను చూపు" ఈ జాతీయాన్ని ఏ అర్థంలో/సందర్భంలో ఉపయోగిస్తారో రాయండి.
కింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి.14×1=14
20. స్వోత్కర్ష( పదాన్ని విడదీసి రాయండి.)
21. దిక్ + అంతం(సంధి పదాలను కలిపి రాయండి.)
22. పుస్తకాలు-(పదం ఏ సంధికి చెందినదో గుర్తించండి.)
1..అత్వసంధి 2.ులనలసంధి3.పడ్వాదిసంధి4.జశ్త్వసంధి
23. ఫలపుష్పములు-( పదానికి విగ్రహవాక్యం రాయండి.)
24.పదిరోజులు-(పదం ఏ సమాసమో గుర్తించండి.)

**1.** ద్వంద్వ సమాసం **2.**ద్విగుసమాసం**3.**బహువ్రీహి**4.**నన్ తత్పురుష
**25.** ధర్మ వ్యాధుండు కౌశికునితో యిట్లనియె(ఈ వాక్యానికి సరియైన ఆధునిక వచనాన్ని గుర్తించండి.)
అ) గృహంబునకురమ్మనియతనిందోడ్కొనిచనియె
**26.** ఈ రోజు పాఠశాలకు సెలవు. (ఈ వాక్యానికి వ్యతిరేకార్థక వాక్యం రాయండి.)
**27.** కింది క్రియాపదాలలో వ్యతిరేకార్థక క్రియను గుర్తించండి.
అ) తినకఆ) తింటే)ఇ) తింటూఈ)తిన్నాడు
**28.** ఆమె పాపకు చేయూతనిచ్చింది .ఆమె పాపను చక్కగా పెంచింది
(ఈ సామాన్య వాక్యాలను సంక్లిష్ట వాక్యంగా మార్చి రాయండి.)
**29.** ఎల్లమ్మ పండ్లను అమ్మింది(సరియైన కర్మణి వాక్యాన్ని గుర్తించండి.
**30.** మీరు ఇంటికి రావచ్చు (ఇది ఏ రకమైన సామాన్య వాక్యమో రాయండి.)
**31** నేను వేదిక మీద ఎలా ప్రవర్తించాను?. (ఇది ఏ రకమైన సామాన్య వాక్యమో గుర్తించండి.)
**32.** వాన వస్తుందో! రాదో !(ఇది ఏ రకమైన సామాన్య వాక్యమో రాయండి.)
**33.** ఆహా !ఆ చిత్రం ఎంత బాగుందో!(ఇది ఏ రకమైన సామాన్య వాక్యమో గుర్తించండి.)
అ) అనుమత్యర్థకంఆ) ప్రార్థనార్థకంఇ)సందేహార్థాక వాక్యం ఈ) ఆశ్చర్యార్థకం.

ఇ.హరినాథ్ గౌడు పాఠశాల సహాయకులు తెలుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల టంగుటూరు బనగానపల్లె (మం) నంద్యాల (జిల్లా)9573222260